కథానిక

పేదవాని బ్రతుకు

— శ్రీ ఎ. బోధాయన

ఆది ఆగష్ట్ 15వ తేదీ ఉదయం పది గంటల సమయం ఎండ తీవ్రంగా లేకపోయినా, వాతావరణం వేడిగానే వుంది ఉదయ భాస్కరుడు తన సహస్రహస్తాలను సందుల్లోకి, గొందుల్లోకి సహితం ప్రసరింపజేశాడు విజయవాడ పట్నంలోని బందరురోడ్డు పైన ప్రజలు తమతమ పనులమీద కొందరు ఆదుర్దాగాను, మరి కొందరు ప్రశాంతంగాను రాకపోకలు సాగిస్తున్నారు బస్సులు, లారీలు, జీపులు, టాక్సీలు మొదలైన వాహనాలన్నీ దుమ్ము లేపుకుంటూ శరవేగంతో ప్రయాణం చేస్తున్నాయి సంఘటన ఎలా జరిగిందో కాని ఒకలారీ తుంటి బలిగిపోగా, మరోలారీ గుంజుకొస్తోంది హోటల్లోని రేడియోలు మామూలు సంగీతాన్ని ఆలాపిస్తున్నాయి అప్పుడే ఫలహారాలు, కాఫీలు పుచ్చుకున్న కనీస ప్రముఖులు తాంబూలపు పూపు తింటూ మందగమనంతో వస్తూంటే, మరికొందరు తమ తమ షాపులు తెరుస్తున్నారు రోడ్లు ఊడ్చే పని ముగింపుకొస్తూగా, అవి బాగుచేయటం తమపని కాబట్టి స్కావెంజర్లు రోడ్లు తుడుస్తున్నారు గుడ్డపీలికలన్నీ పోగుచేసుకు మట్టుకున్న విచ్చివాడు రోడ్డు పోతూ ఏదో వాగుతున్నాడు బడ్డీ కొట్టు క్రింద నిద్రతీసి ఒక గ్రామసింహం గడుసుగా వస్తూ మెల్లగా బయటకు వస్తోంది

ఇంతలోనే యిద్దరు వ్యక్తులు హఠాత్తుగా ఆగిపోయారు. వారిదృష్టి తంగిరాల రాఘవయ్య పార్కు ముందుపడి వున్న మనిషి పైపుకు ప్రసరించింది.

"అతను చనిపోయాడు ముమ్మాటికీ శవమే ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు"

"కాదు ముమ్మాటికి శవం కాదు అతడు జీవించే వున్నాడు కాకపోతే జబ్బుచేసి వుంటాలి, లేకుంటే నిద్ర పోతున్నాడేమో"

"అతడు చనిపోయాడు. ఆ వాలకం స్పష్టంగా తెలుస్తూనే వుంది"

"లేదబ్బా! అతనికింకా తెల్లవారలేదు. స్వేచ్ఛాజీవి" వగ్గు ఉన్నత స్థాయిలోనే ఆగిపోతుంది

"మీ సందేహం నే తీరుస్తా" అంటూ ఎగిరిపోతున్న ఇనప ముక్కు తో కాకి ఒకటి మెల్లగా వచ్చి ఆల తొమ్ము మీద వాలింది చిన్నగా లక్ష్యం చుక్కవద్దకు చేరింది నాసికా రంధ్రం నుండి కారుతున్న ఓ రకమైన పదార్థాన్ని గుంజాలని ప్రయత్నం చేసింది అయినా అతను అలాగే పడి వున్నాడు

ఈ సంఘటనతో చర్చ సాగించే వారికి సందేహనివృత్తి జరిగింది అతు రతతో శవం దాపుకు చేరారు. అతాధం పొందిన కాకి 'కావు, కావు' మంటూ ఎగిరి పోయింది

'అవును అతను నాటికి నూరుపాళ్ళు చచ్చిపోయాడు పాపం' దిక్కులేని వాడు ఎక్కడ పుట్టాడో, ఎక్కడ పెరిగాడో యీ రోడ్డు ప్రక్క జీవితం చాలించాడు'

'అవును ఏ నిముషాన ఏం జరుగుతుందో ఎవరు చెప్పగలరు?'

ఎన్నో విధాలయిన సానుభూతి వచనాలు వారి ముఖద్వారాల నుండి విడుదలవుతున్నాయి

దీనితో ఒకరు తరువాత ఒకరు కుతూహలంతోనే పెద్ద సంఖ్యలో చేరారు. శ్రోతలు చేరుతుంటే, వాతలు పెరుగుతున్నారు. ప్రతి ఒక్కరూ ఆ దిక్కులేని శవాన్ని చూచి తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు

ఇలా అరగంట గడిచింది బక్కచిక్కిన యువకుడా శవం పడ్డాడు బట్టలన్నీ చిరిగిపోయాయి పైగా నల్లగా మురికి పట్టి వున్నాయి శిరోజాలకు తైల సంస్కారం జరిగి ఎంత కాలమైందో చిందరవందరగా వున్నాయి పై మీద ఒక తుండు దాని చివర చిన్న మూటవుంది ఇతర త్రా యింకా ఏమీ లేదు కళ్ళకు మాత్రం చిరిగిన రబ్బరుటూట్లు వేసుకున్నాడు ఈ దృశ్యం ఏమిటో చూదామని మెల్లగా జనాన్ని సందు చేసుకుని లోపలికి ప్రవేశించాడు అంతే "నాన్నా" అంటూ శవం మీద పడ్డాడు

బావురుమంటూ తలబాదుకుంటున్నాడు "నాన్నా! నీ కోసం ఎన్నో సందులు తిరిగాను ఎక్కడెక్కడో వెతికాను. నాన్నా! మమ్మల్ని అధోగతిపాలు చేశావా? చివరకు దిక్కులేని పక్షుల గా మార్చావా? ఇదిగో నీ కోసం కొన్న రొట్టెలు నాన్నా! నా పైపు చూడవూ" అంటూ పాదాలు, చేతులు, ముఖం ఆప్యాయంగా ముద్దుపెట్టుకున్నాడు శరీరం యావత్తు వణికిపోతున్నది. కంఠస్వరం గద్గదమైంది నేత్రద్వయం నుండి కన్నీటి ధారలు జలజలా ప్రవహించుతున్నాయి ఏదేదో తలపోస్తూ దుఃఖసాగరంలో మునిగాడు.

ఇద్దరు రిక్షా త్రొక్కే యువకులు వచ్చారు రెండు మూడు గిసాల క్రిందటనే ఈ అభాగ్య యువకుడు పరిచయమైనాడట తనతో రిక్షా యిప్పించమని ప్రాధేయపడ్డాడట "ఇప్పుడే అడ్వాన్సు డబ్బు కట్టి రిక్షా తీసుకున్నాము ఇతనికోసం ప్రొద్దుట నుంచీ వెతుకుతున్నాము" అంటూ శవం మీదపడి బావురుమంటున్న యువకుని మెల్లగా పలకరించి లేవనెత్తారు వీరిద్దరినీ చూచేసరికి మరింత బావురుమన్నాడు "ఇదిగో మా నాన్న, తిండి పెట్టలేక చేతులారా మృత్యుదేవతకు బలిచేసిన కుపుత్రుడు వీడే" అంటూ తన తల బాదుకున్నాడు రిక్షా యువకులతో పాటు అక్కడ గుమికూడిన ప్రజలందరూ ధైర్యవచనాలు చెప్పారు ఓదార్చారు కొద్దిగా తెప్పరిల్లుకున్నాడు మెల్లగా తండ్రి ముఖం మీద తన తుండు కప్పి తన కథనం చెప్పటం ప్రారంభించాడు

వారిది విశాఖపట్నం జిల్లాలో ఒక పల్లెటూరు మొదటినుండీ వారికి వ్యవసాయమే వృత్తి ఒకరకంగా వారిది మధ్యతరగతి కుటుంబం అని చెప్పవచ్చు వారిలో ఇతడు పెద్దవాడు ఇంకా యిద్దరు తమ్ముళ్ళు, ఒక చెల్లాయి వున్నారు వారికి రెండెకరాల మాగాణి, కొద్దిగా మెట్టభూమి వుండేది ఇంది, ఎద్లూ కూడా వుండేవి నాన్న స్వయంగా సాగు స్వయంగా చేసేవాడు తాను (కిందటి సంవత్సరమే అయిదవ ఫారం పరీక్ష వ్రాసి ఉత్తీర్ణుడైనాడు తమ్ముళ్ళు, చెల్లాయి కూడా బాగానే చదువుతుండేవారు తాను తీరిక సమయంలోను, సెలవుదినాలలోను తండ్రికి సహాయం చేసేవాడు తాను అరకదున్నటం, బండి తోలటం లాంటి పనులు కొంతవరకు అలవాటైనాయి. ఈ పనులు చేస్తున్నప్పుడు నిజంగా ఎంతో సరదాగా వుండేది తన ఆనందానికి అవధులుండేవి కావు. మొత్తంమీద తన కుటుంబం ఏ విధమైన యిబ్బందులకు గురికాకుండా సాఫీగానే గడిచిపోతుండేది తిండికి, గుడ్డకు ఎలాంటి లోపం కనిపించలేదు నిజానికి ఈ ఆస్తి తమ నాన్నదికాదు తన తల్లికి సంబంధించినది అయితే ఆమెకు ఎలా సంక్రమించిందీ తెలియదు కాని అమ్మ ఈ ఆస్తి తనదని ఎప్పుడూ చెప్పేది లేదు పిల్లల్నేమీ ఆమె క్షేమంగా ఎంచుకునేది. ఒక రోజున మాత్రం "అమ్మాయికిగాను బుడుబేయించాలి, దాని మీద బోసిగావుంది, పంట చేతికి రాగానే నాకు డబ్బు యివ్వ" మని అడిగింది నాన్న చీదరించుకున్నాడు "పిల్లల చదువు సంగతేమిటి? వాళ్ళను కనగానే సరిపోతుందా? వాళ్ళను పెద్దవాళ్ళను చేయవలసిన బాధ్యత లేదూ? గొలుసుకు తొందరేమిటి? ఎలాగో వచ్చే సంవత్సరం వివాహం చెయ్యక తప్పదుగా? అప్పుడు చేయవచ్చు కూడదూ" అన్నాడు?

"అమ్మ నాన్న మాటలకు ఎదురు చెప్పలేదు ఇదంతా తాను ప్రక్కగదిలో చదువుకుంటూ స్పష్టంగా విన్నాడు ఇంతకుముందు కూడా అమ్మ నాన్న మాటకు ఎదురు పలకటం తానెరగడు ఇరుగు పొరుగువారు అమ్మను మహాలక్ష్మి లాంటిదని పిలుస్తుండేవారు అమ్మ సలహా లేకుండా చుట్టుప్రక్కలవారు ఎప్పుడూ ఏపనీ చేసేవారు కాదు నాన్న కూడా గ్రామంలో పెద్దగా చెలామణయ్యేవారు. ఏ తగాయిదా జరిగినా నాన్న వెళ్ళందే పరిష్కారం జరిగేది కాదు

ఇలా కాలం దొర్లిపోతున్నది ఈ సమయంలో అమ్మకు అకస్మాత్తుగా జబ్బు చేసింది అది పక్షవాతం జబ్బు అసలు ఆ దినమే అమ్మ కరువవుతుందని తానుభావించాడు కాని అదృష్టవశాత్తు రెండు మూడు దినాలు గడిచాయి చివరకు వ్యాధి దీర్ఘరోగమైంది దీంతో ఇంటిపని యావత్తు చెల్లాయిమీద పడింది మొదటిసారిగా ఆమెను బడి మాన్పించారు. రోగం తగ్గే సూచన కనిపించలేదు మొదట నాటు వైద్యం చేయించారు గత్యంతరం లేక చివరకు విశాఖపట్నం పెంటు ఆసుపత్రిలో చేర్చారు ఒకరకంగా చెప్పాలంటే అమ్మ జబ్బుతోపాటే తమకుటుంబానికి కష్టకాలం దాపురించింది అది పేదకు ధర్మాసుపత్రే గాని, డబ్బు ధారపోయందే ఏపనీ జరిగేదికాదు చివరకు వైద్యశాలలో కూడా ఈ హేయమైన లంచగొండి పిశాచం విలయతాండవం చేయటం తనకు ఆశ్చర్యం కలిగించింది గత్యంతరం లేదు ఎంతడబ్బు ఖర్చుపెట్టయినా అమ్మను రక్షించుకోవాలి అమ్మ తమకు పంచప్రాణాలు ఈ లోకంలో అమ్మకంటె అధికులెవరు? అమ్మలేని సంసారం అంధకారమేగా! అందుకే తానుకట్టిపట్టుపట్టాడు నాన్న ఇంట్లో వున్న తిండిగింజలు అమ్మి మొదట మూడువందలు తెచ్చాడు ఈ మూడు వందలు ప్రాథమిక ఖర్చులకే సరిపోయింది కనీసం మూడు మాసాలైనా వుంటేనే గాని - ఈ దీర్ఘవ్యాధి నయం కాదన్నాడు డాక్టరు దీనితో తనకుటుంబం రెండుగా చీలిపోయింది అమ్మవద్ద తాను - చెల్లాయి ఇంటివద్ద నాన్న తమ్ముళ్ళు అనుకోకుండా వచ్చిన ఈ అవాంతర పరిస్థితులవల్ల కుటుంబ ఖర్చులు అమితంగా పెరిగాయి డబ్బు కొరత ఏర్పడింది అనుపత్రిలో ఎప్పటి కప్పుడు ముడుపులు చెల్లించందే పని జరగదు ముందులు కొనాలి తినకుండా బొలెగడవాలి ఈ పరిస్థితిలో అప్పు చేయక తప్పిందికాదు ఒక దినం నాన్న తనవద్దకు వచ్చి కలతో అడిగాడు "భవిష్యత్తేమిటి? చేతిలో దమ్మిడీ లేదు ఖర్చులు పెరిగిపోతున్నాయి అప్పుచేయక తప్పదు నీ అభిప్రాయం కూడా చెప్పు" అన్నాడు నాన్న యిలాంటి విషయాల్లో తనను సంప్రతించటం యిదే మొదటిసారి ఒకరకంగా తనలో సంతోషం కలిగింది మరో విధంగా భయం వేసింది తృటికాలంలోనే మనస్సులో ఏవో ఆలోచనలు గిర్రున తిరిగాయి నాన్నకు ఏం సలహా చెప్పాలో అర్థంకాలేదు అయినా తల్లిప్రాణంకంటే తనకు మించిందేముంది? అమ్మను కాపాడుకోవాలి తప్పదు "అప్పుచేయండి" అన్నాడు నాన్న తటపటాయించాడు "నేనూ అదే ఆలోచిస్తున్నాను షావుకారు మల్లయ్య కూడా మన పొలంవద్దకు వచ్చి రెండు మూడు దఫాలు జబ్బు ఎలావుందని, కావాలంటే అప్పు తీసుకోమని చెప్పాడు అయితే మనకిప్పుడు ఎంత కావాలి?" ఈ సంవత్సరం తిండిగింజలు కొనాలిగదా! వ్యవసాయానికి పెట్టుబడి కావాలి బండికి పట్టాలు వేయించందే అది పనిచేసే స్థితిలో లేదు ఇక్కడ ఎంతలేదన్నా తమకు ఈ మూడుమాసాలకు మూడువందలంటే గాని కాళ్ళకు ఇంటివద్ద ఖర్చులు వుండనే ఉన్నాయి "కాబట్టి ఆరువందలు తీసుకుంటే ప్రస్తుతం విముక్తుల మవుతాము" అన్నాడు నాన్న ముఖం ఒక రకంగా మారిపోయింది మనస్సులో తిరిగి ఆయనకూడా లెక్క వేశాడు "అవును ఆరువందలు తీసుకోవాలి, తప్పదు అయితే అమ్మతో కూడా ఈ విషయం చెప్పవద్దు అమ్మ సలహా కూడా తీసుకుంటే బావుంటుంది" అన్నాడు ఇద్దరూ కలిసి అమ్మవద్దకు వెళ్ళారు ఈ విషయం చెప్పగానే అమ్మ బావురుమంది "నన్ను గురించి ఆస్తి పాడు చేయవద్దు నాకీ రోగం నయమవుతుందనే నమ్మకం లేదు ఈ పిల్లలను పెద్దవాళ్లను చెయ్యండి" అన్నది తాను అమ్మ మాటలను లక్ష్యపెట్టలేదు నాన్న కూడ తనతో ఏకీభవించాడు "అవును ఈ ఆస్తి దాంతే దానికి ఖర్చుపెట్టకపోతే ఎందుకని? పిచ్చిముఖం దానికేం తెలుసు" అన్నాడు నాన్న మనస్సు గాయి చేసుకున్నాడు "బ్రతికుంటే బలుసాకు తినవచ్చు"

వెంటనే నాన్న వెళ్ళిపోయాడు మరునాడే షావుకారు మల్లయ్య వద్ద ఆరువందలకు అప్పు పుచ్చుకున్నాడు మూడు మాసాలు గడిచిపోయింది అమ్మ జబ్బు మామూలుగానే వుంది అప్పు తెచ్చిన ఆరువందలు హారతి కర్పూరంవలె హరించుకుపోయింది గత్యంతరంలేక తిరిగి ఇంటికి చేరారు అమ్మకు సరైన పోషణలేదు మందులు కొందామంటే డబ్బులేదు ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైంది నాన్న ఈ చిక్కులలో వుండి సక్రమంగా వ్యవసాయం చేయలేకపోయాడు అదునులో నాటు పడలేదు ఎరువుకూడా పోయలేకపోయారు. సరైన పోతలేక ఎద్లు బక్కచిక్కిపోయాయి తన చదువుకు కూడా స్వస్తి జరిగింది, వున్నట్లుండి అమ్మకు జబ్బు ఎక్కువైంది తానుజీవించి వుండగానే చెల్లాయికి వివాహం చెయ్యమని పట్టుపట్టింది తిరిగి అప్పుచేయక తప్పింది కాదు షావుకారు మల్లయ్యకూడా కావాలంటే అప్పు పుచ్చుకోమ్మండని కబురు పెట్టాడు. ఎందుకో తమమీద యింత దయ! నిజంగా ఆయనకు నమస్కారం చేయాలి అమ్మకోరికతో రెక్కలు ఆమె కోరిన ఈ అంత్యకోరిక తీర్చటం విధిగా భావించారు ఒకరకంగా అమ్మకోరికా నెరవేరుతుంది, బాధ్యతలూ తీరతాయి.

అయిదు వందల అప్పుతో చెల్లాయి వివాహం జరిగింది అమ్మ - ఈ లోకాన్ని విడిచి కన్నుమూసింది అమాంతంగా పర్వతం కూలి మీద పడింది నాన్నకు మతిపోయింది జ్వరం - దగ్గు ప్రారంభమైంది తానే ధైర్యంచేసి బాధ్యతలతో లటం ప్రారంభించాడు పొలాన్ని షావుకారు మల్లయ్యకు పాలుకిచ్చాడు అందులో పండిన పంట చేతికి వస్తుందని సంతోషంతో ఎదురుచూశాడు. నాన్ననైనా రక్షించుకుందామని ఆత్రుత చెందాడు తన ఆశలన్నీ నిరాశలైనాయి షావుకారు మల్లయ్య దుష్టబుద్ధి ఒక్కసారే నగ్నంగా బైట పడింది ఒక్క బస్తా గింజలుకూడా యివ్వనన్నాడు అంతా అప్పు క్రింద జమచేసుకున్నాడు మిగిలిన బాకీకి వెంటనే పొలం దఖలుపరచమన్నాడు నాన్నా-తానూ కాళ్ళు వేళ్ళు పడ్డారు తమ దైన్యస్థితిని తెలియచేశారు అయినా ఆ పాషండుని హృదయం ద్రవించలేదు.

అతడు ఏ వుద్దేశంతో నాన్నను లాలించి అప్పు పెట్టాడో, దాని వెనకాల దాగివున్న రహస్యం ఏమిటో అర్థమైంది 'అమ్మదొంగ' అనుకున్నాడు ఇతనియెడల మొదట తనకు ఏర్పడిన అభిప్రాయం క్షణంలోనే మారిపోయింది తమ పాలిటి పెనుభూతమయ్యాడు. మొదట పర్వతమెక్కించి - తరవాత పాతాళంలోకి నెట్టాడు ఇంతకంటే దుర్మార్గం ఎలా వుంటుంది? తన మనస్సు వికలమైంది తన జీవిత నాక పెనుతుపానులో చిక్కుకుంది అది రక్షించబడుతుందనే ఆశ - కించింది గోచుట్టుపై రోకటిపోటు లాగున చిల్లరబాకీవాళ్ళ వత్తిడి కూడా ఎక్కువైంది అవును, చచ్చిపోయే సమయంలోనే గదా రోగి కోటుకు లేది సరిగ్గా తమస్థితి యిలాగే వుంది సరైన మేతలేక అల్లారుముద్దుగా పెంచుకున్న ఎద్దులు రెండూ చనిపోయాయి తమ కుటుంబంలో సుఖ-శాంతులు నశించాయి కష్టాలదేవత తమ ఇంటిలో కాపురం పెట్టింది విలయన్యత్యం మొదలెట్టింది అంతా అంధకారం, అయోమయం తాను మనస్సు రాయి చేసుకున్నాను ధైర్యం చిక్కబట్టుకున్నాను పొలం షావుకారు పల్లయ్యకు దఖలు పరిచాను ఇల్లు, బండి అమ్మివేశాడు బాకీలన్నీ నయాపైసలతో సహా తీర్చివేశాడు బుణవిముక్తి చెందాడు అంతా శూన్యం అన్నాడు

కాని పూలు అమ్మిపోటనే కళ్ళల కటుమా? తన మనస్సు అంగీకరించలేదు? ఆత్మహత్య చేసుకుందామా - ఈ గుప్తాలోచన కూడా వచ్చింది తనలో తానే ఛా అనుకున్నాడు చిట్టితమ్ముళ్లు చిన్నారి సోదరి, వృద్ధుడైన తండ్రీ అంతా కండ్లముందు ప్రత్యక్షమైనారు ఈ ఎనికిందులకు పెద్దవాళ్ళను చేయవలసిన బాధ్యత తనపైనే వుంది పురుషునిగా తన కర్తవ్యం ఏమిటో ఆలోచించాడు ఆత్మహత్య పిరికివాని లక్షణం. అంతరాత్మ ఏదో ప్రబోధించినట్లయింది బాకీలన్నీ తీర్చగా మిగిలిన కొద్దిపాటి డబ్బులో సగం చిట్టి తమ్ముళ్ళకిచ్చి చెల్లాయివద్దకు పంపాడు మిగిలింది కొద్ది మాత్రమే ఒకరాత్రి నిద్రపట్టలేదు ఏవో ఆలోచనలు ఆట్టాయి అమ్మ లేదు పొలంలేదు చివరకు ఇల్లు, ఎద్లు అన్నీ హరించుకుపోయాయి ఈ గ్రామం వదిలి పెట్టాలి నాన్నను రక్షించుకోవాలి ఈ ఆలోచన తనలో ఒక శక్తినిచ్చింది దాని ఫలితమే ఈ విజయవాడకు రావటం

ఇక్కడ తన కెవరూ తెలియదు ఇప్పటికి వారం దినాలైంది జేబులో డబ్బులు కాస్త అయిపోయాయి పస్తులు మాత్రం మిగిలాయి రెండు దినాల క్రిందట ఈ సోదరుల్లిద్దరూ పరిచయమైనారు రిక్షా తెచ్చి పెట్టమన్నాడు. పాపం తన కష్టగాథ విని తప్పక యిప్పించుతామని వాగ్దానం చేశారు ప్రతిదినం పగలంతా ఎక్కడతిరిగినా రాత్రిళ్లు రైల్వేస్టేషనుకు చేరేవారు అక్కడే కునుకుతీసి తెల్లవారగానే ఏదైనా పని దొరుకుతుందేమోనని టవున్ లోకి పోయేవారు రెండు దినాలనుండి నాన్నకూ - తనకూ పస్తే అపలేకొగిస్తి, దానికితోడు-ఆకలిమంట తోడైంది రాత్రి మామూలుగా స్టేషనుకు రాలేక తాను గాఢరాపడ్డాడు తెల్లవారగానే ప్రొద్దుపోయేవరకు చూచాడు ఇంతలోనే అదృష్టవశాత్తు రెండు పెట్టెలు మోయగా అర్థరూపాయి కూలివచ్చింది అది పెట్టి నాలుగు రొట్టెలు కొన్నాడు ఒకటి తానుతిని నాన్నకు మూడుంచాడు చివరకు ఈ రొట్టె ముక్కకూడా పెట్టలేకపోయాడు "చేతికివచ్చిన కొడుకుని వుండీకూడా చివరకు నాన్నకు తిండి పెట్టలేక హత్యచేశాను" అంటూ గద్గద స్వరంతో కూలిపోయాడు బావురుమంటూ విలపించటం ప్రారంభించాడు

ఈ దృశ్యం అందరి హృదయాలను ద్రవీభూతం చేసింది.

"పాపం ఎంతటివాడికి ఎలాంటి గతి పట్టింది?"

"అవును ఎవరికి ఎలాగిచి పెట్టాడో, అలా అనుభవించక తప్పదు"

"అవును ఖర్మం అంటే అదే! అనుభవించక తీరదు"

ఇలా అందరూ తమతమ సహజ ధోరణిలో సానుభూతిని వెల్లడించుకున్నారు ఇంతలో ఈ యువకునికి పరిచయమైన రిక్షా యువకులిద్దరు ముందుకు వచ్చారు "యిప్పుడు కావలసింది వేదాంతం కాదు క్రియ కావాలి అంత్యక్రియలు జరగాలి ఇదిగో మావంతు" అంటూ చెరి ఒక రూపాయి తీసి శవం ప్రక్కన వుంచారు ఈ ప్రబోధం అందరినీ కర్తవ్యోన్ముఖులను చేసింది పావలా, అర్థ, రూపాయి ఎవరికి తోచింది వారు అక్కడ పడవేశారు తగుమాత్రం చేరింది భజనలు, బాజాలు, సాంబ్రాణి, పూలు, గంధం, దేనికీ కొరత లేదు అంతో ఆలో ఊరేగింపు బయలు దేరింది. కృష్ణవేణి తీరంలో వైభవంగా అంత్యక్రియలు జరిగాయి దిక్కులేకుండా రోడ్డుపై జీవితం చాలించిన శవం - ప్రజల తోడ్పాటుతో భూమాత గర్భంలో శాశ్వతంగా తల దాచుకుంది.

కె. లైలో జూలై 11 న తేదీ జరిగిన కవి సన్మానానికి కృతజ్ఞత తెలుపుతున్న శ్రీ వి లక్ష్మీకాంత మోహన్, కూర్చున్నవారు కవిసామ్రాట్ నోరి నరసింహశాస్త్రి, తెనాలి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గ్లాస్, శాసనసభ్యురాలు శ్రీమతి రోడామిస్త్రీ

పిల్ల పిడుగు

(8వ పేజీ తరువాయి)

గదిలి పెట్టేశాను

మేదావంగా టి బయటపడాలంటే మేమింకా చాలా దూరం ప్రయాణం చెయ్యాల్సివుంది మా పైని కుల్లో కొంతమందివద్ద గింజ కూడా మిగలలేదు కుర్రవాడు కూడా చేరుకు పిండంతా మొత్తం బొక్కేశాడు లేమన్ను అవసరమైనవారికి తనవద్దకున్న లేమన్నను పంచటానికి కమ్యూనిస్టు పార్టీ పద్ధతులు నిర్ణయించారు ఇటువంటి దిస్థితుల్లో వారిచ్చిన సాయం ఏదో ఒకటి రెండు గిద్దల బియ్యమే గాదు, వారి జీవితాలను అంకితం చేశారు

రోడ్డుపై విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో నేను మాశిలం నుండి కేంద్ర కార్యాలయానికి వెళ్ళాను అక్కడ అకుర్రవాడు అప్పటికే తన వేపుడుపిండి వండు కున్నాడు మేం అన్నం తింటూంటే, అతడు మాకేసి తేరిచూస్తూ, నిండా తిండి నా మా తింటున్నాడు నా తిండి పూర్తయేసరికి, అతను తినాల్సిన గాంటలో చాలకొద్దిగా మాత్రమే పూర్తి చేశాడు అతనుకూడా తింటం అపుచేసి తినబండారాల సంచి కట్టేశాడు

"నీవంత నెమ్మదిగా తిన్నావే?" అని అడిగాను

"తప్పేసండి! నేను నా వద్ద నున్న తినుబండారాలన్నీ ఒక్కసారే పట్టించకూడదు ఏమాట విని మేమంతా ఆయుతం తప్పకు నేను మీ పదార్థాలను ఎలా తినేది" అంటూ చెప్పుకు పోతున్నాడు కుర్రవాడు

"అబ్బాయి, నీవు మికంగా వుండడం నేర్చుకోవాలి అంతేగాని తిండి అంత నెమ్మదిగా తినకూడదు" అని నేనతనికి సానుభూతి వాక్యాలు చెప్పాను

ఇప్పుడే "పిల్లపిడుగు" లో మార్పు వచ్చింది ఆ బండ ముఖం, గుండ్రపు ముఖం తగ్గిపోయింది మేమెక్కడికి తరలి వెళ్ళినా, అక్కడల్లా అతను ఎంతో దూరంవెళ్ళి అడవుల్లో దొరికే కాయగూరలు తెస్తుండేవాడు వాటిని వేపుడుపిండితో కలిపి వండేవాడు గతంలో తన దగ్గరవున్న తినుబండారాలన్నీ తినడంలో వెనకా ముందూ మాడేవాడు కాదు! కాని ఇప్పుడో!! ఇతర్ల ఆహారం తింటున్నప్పుడు ప్రతి ఒక్కదాన్నీ భద్రం చేసేవాడు ఇంకా వివేచన, అపరి పక్వంగావున్న అతని ఆత్మలో అసాధారణమైనదేదో అంతర్భూతమై వుందని నేను భావనపట్టగలిగాను

ఒక రోజున ఎర్రసైన్య దళం విశ్రాంతి తీసుకుంటుంది ఆ సమయంలో మాకా కుర్రవాడు కనపడలేదు అతడు మనకన్నా వెనకబడి పోయాడని పార్టీ కార్యదర్శి నాకు చెప్పాడు మేమొచ్చిన దారి వెంట కనుమాపు అందినంత వరకూ తేరిమాశాను కాని అతణ్ణి గుర్తుపట్టలేక పోయాను మా దళం యాత్రను కొనసాగించ దానికి సిద్ధంగా వున్నప్పుడు మాత్రం అతన్ని అల్లంత దూరాన తడబడుతూ నడుస్తూ రావటం చూశాను నేనతని కోసం ఎదురుచూస్తున్నానని ఆ కుర్రవాడు గమనించాడు గమనించి, తనకేమీ జరగనట్లే మామూలుగా నిటారుగా నడచుకుంటూ నాదగ్గర కొచ్చాడు.

"ఏం! నీకేమైనా దెబ్బతగిలిందా?" అని అడిగాను

"ఎబ్బే ఏమీలేదు" అంటూ సమాధాన మిచ్చాడు ఆ కుర్రవాడు, ఏమీ జరగనట్లే బోజు పెడుతూ.

"కాలి వ్రేళ్ళేమైనా పాక్కాయా?"

"లేదు, లేదు"

"నీ మాటల కేమిలే" అనుకుని అతడి కాలుకున్న బూట్లను బలవంతాన బయటికి తీశాను చూస్తినిగదా అతని పాదాలు ఎంత భయంకరంగా వున్నాయని! అనేక చోట్ల చర్మం లేచిపోయి ఊడిపోయాయి రక్తం కారుతోంది ఎర్రటి కండంతా వుంది చుట్టూ, పొక్కుకట్టి వుంది అంత లెక్కలేకుండా కొత్తనెత్తురు పోసుకుంటోంది దాన్ని కట్టి అతని పాదాలు చాల రోజులనుండి గాయపడ్డా యనేది స్పష్టం ఒకానొక సందర్భంలో దీని కంతటికీ కారణమేమిటో నేనర్థం చేసుకున్నాను తనపైనున్న బరువు అతని కాళ్ళు మోయలేక పోవడం వల్లా, తనకాళ్ళ మేదున్న తననుగూర్చి బాధపడకుండావుండేందుకుగాను వాస్తవాన్ని వారికి చెప్పకుండా దాచాలని తాను భావించడంవల్లా అతను తన సంచిలోని తినుబండారాలన్నిటిని వరుసగా తినడం మొదలుపెట్టాడు తను బాధపడుతున్నట్లు ఇతర్లు పసిగట్ట రావని అతని ఉద్దేశం ఎంత సాహసం ఎంతసాహసం! మొకట్లో నేనీ పరిస్థితిని అర్థంచేసుకోలేక పోయాను ఈ నా తప్పిదానికి నిలువెల్లా బాధపడ్డాను నన్ను నేను తిట్టుకున్నాను నా కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి

"ఎబ్బే! దానికింత బాధ పడతారేమండీ నేను నడవగలను జపాన్ వ్యతిరేక విప్లవపోరాటం సాగుతున్న ఉత్తర షెన్సీవరకూ నడువగలను లెండి" అన్నాడు ఆకుర్రవాడు

"అవునవును మనం అక్కడికి వెళ్ళాల్సిందే నివ్వు నీవు పీపుమీద ఎక్కించుకు వెళ్తానురా" అంటూ నా చేతులు చాపాను

"ఉహూ! లేదు నేను ఎక్కను నన్ను మరొకళ్ళు ఎత్తుకు వెళ్ళడం నాకిష్టంలేదు" అన్నాడు అతను చాపిన నా చేతుల్ని అవతలకి నెట్టివేస్తూ

అయినా గాని నేను అతని మాటల్ని లెక్కచేయకుండా అతణ్ణి నా వీపుపై ఎక్కించుకుని నడవ సాగాను

ఆ మరసటిరోజు కూడా నేనలాగే అతికష్టంమీద సగంరోజు నడిచి వెళ్ళాను ఈలోగా సాయంకాలమయింది ఒకచోట ఆగాం చాల దూరంవరకూ ఒక్కముక్క కూడా మాట్లాడని ఆ పిల్లవాడు ఒక్కసారి తనగొంతు విప్పాడు అతను నెమ్మదిగా నన్ను ప్రశ్నిస్తుంటే అతని కళ్ళల్లో నాకేదో అగ్నికణాలు అవుపించాయి

"మైదానం దాటిపోవాలంటే ఇంకెంతదూరం ఇలాప్రయాణం చేయాలండీ?" అని అడిగాడు

"ఆ దాదాపు చివరికి చేరుకున్నాంలే" అన్నాను నేను.

"మంచిది, మంచిది" అంటూ ఒక్క క్షణం ఆలోచించి, "మనదళ కేంద్రం వద్ద నున్న తలిదండ్రుల కేంద్రానికి నన్ను పంపించండి" అన్నాడు పిల్లవాడు

"ఆ మాటలకు ఓ పిల్లపిడుగా" అన్నాను నేను

"అలేవాణ్ని కాదుగాని, మీ వీపు మీద ఎక్కించుకుని నడవమంటే మీకెంత ప్రయాసో తెలుసా నన్ను కాస్త అవతలికి చేర్చడం మంచిది" అని మళ్ళీ అన్నాడా పిల్లవాడు.

వాస్తవానికి ఆ కుర్రవాడిని వీపు మీద పెట్టుకుని ఇంకెంతమాత్రం నడవలేనన్న సంగతి నాకు తెలును పైగా మా కంపెనీకి చెందిన అనేక మనుష్యుల్ని చూసుకోవలసిన బాధ్యత వుంది నామీద అంతేకాదు ఆ పిల్లవాడు నా వద్ద వుండేకన్నా దళ కేంద్రంలో వుంటే కాస్త మంచి, చెడ్డా చూస్తారు కాబట్టి కుర్రవాడి కోర్కెను అంగీకరించాను సరేనె నతణ్ణి దళ కేంద్రం వద్దకు తీసుకు పోయాను అక్కడే కొంత వేపుడు పిండి తీసుకుని అతనికిచ్చాను కాని అతను ససేమిరా తీసుకోనని మొండికేసి తిరిగి నాకిచ్చేశాడు

"సాకన్న మీరు ముఖ్యులు ఆపిండిని మీవద్ద అట్టిపెట్టుకోండి" అన్నాడతను

నాకు ఎక్కువ వ్యవధి లేనందున, గబగబా ఆ పిండి పొట్లాన్ని అతని చంకలో కుక్కి, వెనక్కు తిరిగి వెళ్ళిపోతున్నాను "ఏమండోయ్!" అంటూ అతను పెద్దగా పిలుస్తున్నాడు

కొంతదూరం వెళ్ళిన తరువాత వెనక్కు తిరిగిచూశాను అతనొక కర్ర సాయంతో లేచి నిలబడ్డాడు అతని కళ్ళు వెంబడి నీళ్ళు కారుతున్నాయి "నాబాధ్యత లింకా పూర్తి కాలేదండీ" అంటూ "మీరు నన్ను విమర్శించాలనుకుంటే, ఆ విమర్శలో ఘాటుగా చేయండి" అన్నాడు

వాస్తవానికి బాధ్యతల నిర్వహణలో విఫలుడైంది ఆ కుర్రవాడు కాదు, నేను రాజకీయ కమిషనర్ (అధికారి) గా నా దళంలోని ప్రతిఒక్క సభ్యుడూ మైదానం జయప్రదంగా దాటి వెళ్ళేటట్లు చూసే బాధ్యత నాది ఇందుకు నేనెంతగానో విచారపడ్డాను

ఈ ఘటన జరిగి ఇప్పటికి 20 సంవత్సరాలకు పైగా గడచిపోయింది ఈనాడు మా విప్లవం జయింపొందింది ఈ "పిల్లపిడుగు" ల్లో చాల మంది సోషలిజం నిర్మాణంలో నిర్విమఖగా వున్నారు ఎర్రసైన్యం శైత్రయాత్రా సమయంలో పాల్గొన్న వ్యక్తులూ, ఘటనలూ నాకెప్పుడు గుర్తుకొచ్చినా, ప్రత్యేకంగా ఈ "పిల్ల పిడుగు"ను మాత్రం మరవలేను

ఎర్నాకుళం, కొచ్చిన్, మట్టన్ చెరి నగరాలను కలిపి ఒకే కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని కొందరు కౌన్సిలర్లు ప్రకటన చేశారు.

పెత్తనం కోసం వలస దార్ల కుమ్ములాట

(3 వ పేజీ తరువాయి)

పత్యం భారతదేశం లోపలి ప్రాంతాలను మిగతా ప్రపంచంతో సంబంధం లేకుండా చేసింది. ఫలితంగా ఈ ప్రాంతాల అభివృద్ధి కుంటుపడింది యూరోపియన్లు అంటే తెల్లవాళ్లు భారతదేశంలో కాలుపెట్టే వరకూ, కొన్ని సందర్భాలలో మలబార్ కోస్తా దేశం మొత్తం మీద బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం కోటకోటలు (వాటిని పెంచాలంటే సంవత్సరాల పాటు శ్రమపడాల్సి వచ్చేది), లవంగాలు, దాల్చిన-ఇవి మలబార్ సంపదకు మూలకందాలు మలబార్ లో వున్నంతభాగ్యవంతమైన వర్తకవర్గాలు గానీ, పలుకుబడిగల వారుగానీ భారతదేశంలో ఎక్కడా వుండేవారు కాదు భారతదేశంపై దురాక్రమణ జరిపినవారు, ప్రాచ్యదేశాలతో అంతకుముందే భారతదేశానికి స్థిరపడి పోయిన వర్తకసంబంధాలను దెబ్బ కొట్టారు నాశనం చేశారు రెండు శతాబ్దాలకాలంలో కాలికట్, ఓకార్ లాంటి పెద్దపెద్ద రేవుప్రాంతాలు అనేక దాడులకు గురైనాయి ఈ దాడులలో పోర్చుగీసువాళ్లు కోస్తా ప్రాంతాన్ని దోచుకుని రేవుపట్టణాలను, వాటిని ఆనుకునివున్న గ్రామాలను తగులబెట్టారు స్థానిక ప్రజల్ని మారుమ్మడిగా హత్య చేశారు వేలాది కోకొల్లలు చెట్లను నరికివేశారు అటువంటి విపత్కర పరిస్థితుల్లో మలబార్ కోస్తాలో ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందకపోవడం సహజమే మరి అవిధంగా మలబార్ కోస్తా తనకున్న పూర్వప్రాభవాన్ని కోల్పోయింది

మొగల్ సామ్రాజ్య అవతరణ

శక్తివంతమైన ఫ్యూడల్ మొగల్ సామ్రాజ్యావతరణతో, హిందూస్థాన్ ప్రతిపత్తి ప్రధాన సమస్యగా ముందుకొచ్చింది 17వ శతాబ్దం ప్రారంభానికే మొగల్ సైన్యాలు ఆ సామ్రాజ్య సరిహద్దులను కాశ్మీర్ నుండి అహ్మదాబాద్ వరకూ, బెంగాల్ నుండి గుజరాత్ వరకూ విస్తరింపజేశాయి అయినప్పటికీ ఆ సైన్యాలు పోర్చుగీసువాళ్లను భారత భూభాగంనుండి ఉద్వాసన చెప్పలేకపోయాయి 17వ శతాబ్దంనుండీ మలబార్ ఖండ ప్రాంతంగానే వుంది వ్యవసాయంలో ఫ్యూడల్ సంబంధా లేర్పడ్డాయి ఇదివాలా బలంగానే ఏర్పడ్డాయి వ్యవసాయాపనులకు బానిస కార్మికులను వినియోగించే వారు ముఖ్యంగా సమాజంలోని తక్కువ కులాలవారి జీవితం దుఃఖభాజనంగా మారింది

పోర్చుగీసువాళ్లు కొల్లగొట్టి ధ్వంసం చేసిన ప్రాంతాలలోనూ, భారతదేశంలోని వారి వలసల్లోనూ ఉత్పత్తిశక్తుల అభివృద్ధి ఆగేది దాదాపు నిలిచి పోయింది స్థానిక చేతివృత్తులు మూలబడ్డాయి గోవాకు ఎదురుగా అంటే పోర్చుగీసువాళ్ళు ఆక్రమించుకున్న సువిశాలమైన భూభాగంలో పంట పండే ప్రాంతం తరిగిపోజొచ్చింది ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించడం గూర్చి దురాక్రమణదారులు పట్టించుకోకపోవడమే ఇందుకు కారణం

దీనికితోడు కాథలిక్కు-చర్చి అధిపత్యంకూడా ఒక ఆటంకంగా పరిణమించింది 1557 వ సంవత్సరంలో గోవాలో ముందు యూదుల పైనా, ఆ తరువాత భారతీయుల పైనా నిర్బంధ విచారణ నడచింది భారతీయులప్పుడు క్రైస్తవ మతం పుచ్చుకున్నారు "నిర్బంధ విచారణ" (గోవాలో ఇది 1814 లో రద్దుఅయింది) సందర్భంలో వేలాది భారతీయులు నిండుప్రాణాలను గోల్పోయారు

1926 లో పోర్చుగీసువాళ్ళు కాలు భూములనుగూర్చి విచారణ ప్రారంభించారు గోవా భూభాగంపైనున్న 184 గ్రామాలలో మరింత గట్టిగా భూమిశిస్తు విధానాన్ని అమలుపర్చే ఉద్దేశంతోనే ఈ విచారణ జరిపారు

ఈ బుడతకీచులు అప్పటి గ్రామీణ వ్యవస్థనూ, పన్నుల విధానాన్నీ అలాగే వుంచి కాపాడ్డానికి ప్రయత్నించారు వాస్తవానికి విధానమూ, వ్యవస్థా మూలంలో భారతదేశంలోనున్న ఇతర ప్రాంతాలలోవున్న గ్రామీణ వ్యవస్థ కన్నా భిన్నమైనదేమీ కాదు. కాకపోతే కాలం గడచినకొద్దీ, గోవా గ్రామాల్లో క్రమేణా మార్పులు వచ్చాయి.

గోవా గ్రామాల్లో మార్పులు

ఒకవైపున సమాజంలో భాగాలకు వున్న కొద్దిపాటి కుటుంబాలు గ్రామాల్లో అధికారాన్ని చేజిక్కించుకో నారంభించాయి ఈ గ్రామంలోని మిగతా రైతాంగాన్ని తమ యిష్టాయిష్టాలపై ఆధారపడి నడచుకునే కౌల్దారుగా మార్చుకున్నారు ఈ కౌల్దారు ఆ బడాలకు వస్తురూపంలో కౌలు చెల్లించేవారు రెండోవైపున, గ్రామీణ సమాజంలో సంపూర్ణ సభ్యులుగావుంటున్న (గోవంకర్లు అంటారు) వారు వర్తకులకు (ఖుంతాకర్లు) వడ్డీ వ్యాపారులకు ఎక్కువ ఋణాలు చెల్లించాల్సివచ్చింది 1765 వరకూ గోవంకర్లు అనబడేవారికే భూమిని కలిగివుండే హక్కు వుండేది ఎటుతిరిగీ 19వ శతాబ్దం మధ్య భాగంలోనే ఖుంతాకర్లు అనబడేవారు చట్టబద్ధంగా గ్రామీణ వ్యవహారాల్ని చక్కదిద్దుకోవడం అరంభించారు 1882 లో గోవా భూభాగంపైన గ్రామీణ సమాజపు సేదాన్ని అధికార పూర్వకంగా రద్దు చేశారు.

బ్రిటిష్ వాళ్ళు, డచ్ వాళ్ళు సముద్రాధిపత్యం సాధించేసరికి, ప్రాగ్దేశాలలో పోర్చుగీస్ వాళ్ళు తమ వలసలకు అంటిపెట్టుకొని వుండడం కష్టమైపోయింది పోర్చుగీస్ నౌకలపైన, డచ్, బ్రిటిష్ నౌకలు దాడిచేసేవి ప్రాచ్యదేశాలకు చెందిన సరుకులను లిస్బన్ కు తెచ్చుకుంటా నౌకలు అడ్డుకునేవి పెద్ద ఎత్తున సైన్యాన్ని సమీకరించి చుట్టుముట్టేవి పోర్చుగీస్ వలసలకు మధ్యసంబంధాలకు అంతరాయం కల్పించేవి ఒకదానికొకటి సంబంధం లేకుండా చేసుకొచ్చేవి అంతేగాదు, డచ్, బ్రిటిష్ వాళ్ళు పోర్చుగీసు వలసల్లో స్థానిక ప్రజలకు చెందిన సేనలిచ్చి బలపర్చేవారు 1605 నుండి మొలక్కస్ లోని పోర్చుగీస్ స్థావరాలను క్రమంగా డచ్ వాళ్ళు సాయుధపోరాటాలు నడిపి స్వాధీనం చేసుకోవడం ప్రారంభించారు. ఈ విధంగా 1612 నాటికి డచ్ వాళ్ళు సింహళంలో కాలుపెట్టారు 1616లో బ్రిటిష్ వాళ్లు అర్ముజ్ ను స్వాధీనం చేసుకున్నారు పోతే అరకాన్ నుండి డచ్ వాళ్లు పోర్చుగీస్ వాళ్ళని తరిమి వేశారు

ఇక ఇద్దరు ప్రబలమైన (డచ్, బ్రిటిష్) శత్రువులను ఎదుర్కోలేరని పోర్చుగీస్ వాళ్ళు గుర్తించారు. 1630 లో బ్రిటిష్ వాళ్ళతో సంధి ద్వారా మలబార్ కోస్తాలో స్వేచ్ఛా వ్యాపారానికి బ్రిటిష్ కు అవకాశం కల్పించారు ఈవిధంగా పోర్చుగీస్ వాళ్ళ బలదర్పాలు మళ్లీ ముఖం చూడకుండా నశించాయి 1683 లో తిరిగి మొగల్ సామ్రాజ్య సైనికులు బెంగాల్ నుండి తరిమికొట్టారు 1641 లో మలయా ద్వీపకల్పాన్ని వదలుకొన్నారు 1650 లో అరబ్బులు మస్కట్ ప్రాంతాన్ని పోర్చుగీస్ వాళ్ళనుండి స్వాధీనం చేసుకున్నారు అలాగే సింధుశాఖ నుండి పోర్చుగీస్ వారికి ఉద్వాసన జరిగింది 17వ శతాబ్దం 40-50 సంవత్సరాల మధ్య డచ్ వాళ్ళు నెమ్మదిగా పోర్చుగీస్ వాళ్ళను సింహళంనుండి పూర్తిగా సాగనంపారు తరువాత 1660 ఆ ప్రాంతాల్లో మలబార్ కోస్తాకు చొచ్చుకువచ్చారు. 1662 లో డచ్ వాళ్ళు క్రాంగనూర్ ను కూడా పట్టుకున్నారు (సశేషం)

సత్తెనపల్లి తాలూకాలో నాయకుల పర్యటన

సత్తెనపల్లి, జూలై 18

సత్తెనపల్లి తాలూకా మూడవ బంజరు మహాసభ బెల్లంకొండలో జూలై 21వ పగలు గం॥ 12లకు జరుగుతుంది ఈ సందర్భంగా రాజుపాలెం బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అమంచి నరసింహారావు, శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు జూలై 15 నుండి క్రింది విధంగా పర్యటన జరుపుతారు

జూలై నెల 18 వ తేదీన కొమెరపల్లి, కేశవరం, చిర్యాల, కోట్నూరు (రాత్రి బహిరంగసభ), 8న మూడి పాడు, చల్లగరిగె, తాడువాయి, అచ్చంపేట, పెదపాలెం, కొండూరు, దొడ్లేరు (రాత్రి బహిరంగ సభ), 19న రెడ్డిగూడెం, బ్రాహ్మణపల్లి, రాజుపాలెం, గంగిరెడ్డిపాలెం, చవలంపాటి పాలెం, నంది రాజుపాలెం, కోటనెమలిపురి, పెదనెమలిపురి (బహిరంగ సభ), 20న దేవరంపాడు, తిప్పరాజపురం, గుండ్లపల్లి, ఇనుమెట్ల, చల్లపల్లి, ఉప్పలపాడు, బలిజేపల్లి, కొత్తపాలెం, బీరవల్లిపాయ, గణపవరం (బహిరంగసభ).

రిజిష్టర్డ్ సంస్థల ప్రదర్శనలు

హైదరాబాద్, జూలై 14

రిజిస్టరయిన ప్రభుత్వం సమ్మతించిన సభలూ, సంస్థలూ ఏవైనా ప్రదర్శనలను ఏర్పాటు చేసినప్పుడు వాటిని వినోద పన్నునుండి మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది

ఈ ఉత్తర్వు ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటినుండీ అమలులోవున్నట్లుగానే భావించాలి ఈ ఉత్తర్వు సంవత్సరంపాటు అమలులో వుంటుంది ఈ క్రింది సంస్థల ప్రదర్శనలను పన్ను నుండి మినహాయించారు

1 నృత్య నాటకాలు కాక మిగతా అన్ని నాటక ప్రదర్శనలు.

2 అన్నిరకాల సంగీత, నృత్య ప్రదర్శనలూ, యింకా యితర ప్రదర్శనలు.